
# లవ్ గేమ్

### అడల్ట్స్ ఓన్లీ కథ

**బద్దిగం పాండురంగారెడ్డి**

ఎప్పటిలానే రాజేష్ని గెస్ట్ హౌస్‌లో కలుసుకున్నాను.

అతను నా దగ్గరకొచ్చి నిలబడ్డాడు. నేను కూర్చున్న సోఫా మీదకు రెండు చేతులేసి నా కళ్ళ లోకి తొంగి చూశాడు.



''ఏమిటి రాజేష్ అలా చూస్తున్నావ్?''

''ఈరోజెందుకో నువ్వు చాలా అందంగా కనిపిస్తున్నావు లల్లీ''

''రోజూ చూసే ముఖమే కదా ఇదీ!''

''ఏమో ఈ వేళ ఏదో కొత్తగా వింతగా నీ అందం ద్విగుణీకృతమౌతుంది'' మార్దవంగా అన్నాడు.

నేను నవ్వి అతన్ని తప్పించుకొని లేచి నిలబడ్డాను.

''అప్పుడే వెళ్ళిపోతున్నావా?''


''వచ్చి చాలా టైం అయింది''

''నన్నిలా ఒంటరిగా వదిలి వెళ్ళటం భావ్యం కాదు'' దీనంగా అన్నాడు.

''రోజూ విడిచిపోతున్నాముగా''

''నాకోసం కొంచెంసేపు కూర్చోలేవా? ఈవేళెందుకో నా మనసు బాగోలేదు లల్లీ''

అతని మాటల్లో అర్థింపు! చూపుల్లో దీనత్వం! ముఖంలో నిస్సహాయకత్వం! తిరిగి నన్ను సోఫాలో కూర్చోబెట్టేశాయి.



అతను నిలబడే నా ముందు అటు ఇటూ పచార్లు చేస్తున్నాడు.

అతను సిగరెట్ వెలిగించాడు. అతని ముఖమెందుకోగానీ గంభీరంగా వుంది. నోట్లోంచి పొగ వదులుతూ, దానివంక చూస్తున్నాడు. నేను రాజేష్ వైపు చూస్తున్నాను.

రాజేష్ ఎంత అందమైన వాడు. అతడు నన్ను ప్రేమించడం ఎంత అదృష్టం.

రాజేష్ కోసం, కాలేజీలో ఎంతమంది అమ్మాయిలు ప్రయత్నించారో తనకి తెలుసు.

అమ్మాయిల్ని ఆకర్షించే అందం అతనిది.

అందర్నీ కాదని రాజేష్ తనని ప్రేమించాడంటే? మొదట్లో తను ఆశ్చర్యపోయింది.

తను అందమైనదే!

నా అందం మీద నాకు నమ్మకం ఉంది. నా చూపుకోసం ఎంతమంది అబ్బాయిలు తహతహలాడుతున్నారో తెలుసు!

నన్ను ప్రేమించాలని ఎంతగా పడిగాపులు పడుతున్నారో తెలుసు. నాతో ఏదో వంకతో మాట్లాడాలని అబ్బాయిలు పడే పాట్లు తెలుసు.

కానీ..

నా మనసు ఎవరిమీద లగ్నం కాలేదు. అసలు ప్రేమ, ఆకర్షణ అంటే ఏమిటో నాకు పూర్తిగా తెలియదు.

రాజేష్ని చూసినప్పుడు మాత్రం నా మనసు వశం తప్పిందనే చెప్పాలి మరి!

రాజేష్ నా క్లాస్‌మేట్- నా పక్క బెంచి మీదే కూర్చుంటాడు.

క్లాస్‌లో ఉన్న మగవాళ్ళ చూపులన్నీ నామీదే ఉంటాయి.

నా చూపులు మాత్రం రాజేష్ మీదే ఉంటాయి.

విచిత్రమేమిటంటే-

రాజేష్ ఏ అమ్మాయి వైపు కన్నెత్తి చూడడు!

ఇక నా వైపు మాత్రం ఎలా చూస్తాడు?

నా వెనుక చివరి బెంచిమీద కూర్చున్న డేవిడ్, రఘు,

## బొద్దుగా వుంటానంతే

'వసంతం' తర్వాత ఆర్తీ అగరా ల్ నటించిన చిత్రం ఏదీ ఇంతదాకా రాలే ు. ఇంత గాప్ తర్వాత ఆమె నాగార్జునతో టి స్తోన్న 'నేనున్నాను' త్వరలో రిలీజ్ ః వో తోంది. ఇందులో తన పాత్ర ఎంతో బా ్రం దంటున్న ఆర్తీ- సినిమాకీ సినిమాకీ ్యాప్ ఎక్కువ రావడానికి కారణం- చూజీగా ండ దమేనని తేల్చేస్తుంది. నన్నంతా బాగా ావ య్యావంటున్నారుగానీ, నా జాగ్రత్తలో నేను న్నాను. ఫిజిక్ విషయంలో తగిన జా ్రత్తలు తీసుకుంటూనే వున్నాను. అయినా స్వ హాగా నేను బొద్దుగా వుంటానుగానీ ‹ వుగా వుండను అంటుంది ఆర్తీ.



మురళి- ఆ ముగ్గురూ, సమయం దొరికినప్పుడల్లా, నన్ను అ రిపెట్టడానికి ప్రయత్నించేవారు.

రెండు మూడుసార్లు ఆ ముగ్గురికీ గట్టిగా వార్నింగ్ కూ ా ఇచ్చాను. కానీవారు అల్లరిని మాత్రం మాన ేదు.

బస్‌స్టాపు ద ర, కాలేజీ గేటు ముందర, నేను రోడ్డుమీద ఎక్క డ కనిపించినా సరే-

నన్ను చూ ి వెకిలిగా నవ్వడం, నా వెనకపడి పిచ్చిపిచ్చిగా పా ాలు పాడటం ఇంకా ఏవేవో వెధవ్వేషాలేసేవారు.

నాకు చిరాకు పించేది. వారిని చెప్పుతీసి కొట్టాలనిపించేది. వ రిని నడిరోడ్డు మీద కొట్టేంత ధైర్యం నాకు లేద ు.

ప్రిన్సిపాల్‌గా కి రిపోర్టిచ్చినా లాభం లేదు.

ఒకసారి-

నేను క్లాస్‌రు ూమ్‌లోకి వెళ్ళబోతున్నాను.

రూమ్ గుమ్మం ముందు ఆ ముగ్గురూ అడ్డుగా నిలబడున్నారు. నన్ను చూసి కూడా చూడనట్లే కబుర్లు చెప్పుకుంటున్నారు.

''మిస్టర్స్ నేను లోపలికి వెళ్ళాలి తప్పుకుంటారా?'' అన్నాను. వాళ్ళు నా వంక చూసి ఒక వెధవ నవ్వొకటి నవ్వేరు.

''మేము తప్పుకుంటనే గానీ లోపలకు వెళ్ళలేవా?'' డేవిడ్ అన్నాడు.

వాళ్ళతో పోట్లాట పెట్టుకోవడం కొండతో పొట్టేలు ఢీ కొన్నట్లే. మరోసారి అడిగాను. ఈసారి మరింత వెకిలిగా జవాబు చెప్పేరు-

''అడ్డు తప్పుకోండి''

ఆ మాట అంది నేను కాదు. నా వెనక ఎవరో అన్నారు. తిరిగి చూశాను. ఎదురుగా రాజేష్- అప్పుడే వచ్చినట్లున్నాడు.

''కావాలంటే నువ్వు లోపలికెళ్ళు రాజేష్'' అన్నాడు డేవిడ్.

''మీరు అడ్డు తప్పుకుంటారా? తప్పుకోరా?'' కరుకుగా అన్నాడు రాజేష్.

''తప్పుకోకపోతే?'' తల బిరుసుగా అన్నాడు మురళి.

''చెయ్యవలసిందే చేస్తాను'' మరింత కోపంగా అన్నాడు.

వాళ్ళేమనుకున్నారో ఏమో మరి బుద్ధిగా గుమ్మం దగ్గర్నుంచి అడ్డు తొలిగారు. రాజేష్‌తో ఘర్షణ పడటం వారికిష్టమై ఉండదు.

ఎందుకంటే?

రాజేష్ భాగ్యవంతుల బిడ్డ. తనకున్న డబ్బుతో ఆ ముగ్గుర్నీ క్షణాల మీద ఏమైనా చేయించగలడు. అందుకే అతనితో కయ్యానికి కాలు దువ్వలేకపోయారని ఊహించుకున్నాను.

క్లాసులో కూర్చుని అతని వైపు ఓరగా చూసాను.

అతని ముఖవర్చస్సు ఉషస్సులా ప్రశాంతంగా ఉంది. అతనిలో ఠీవి, దర్జా ఉట్టిపడుతున్నాయి. లక్షాధికారుల ఇంట్లో పుట్టినా, అతనిలో అహంకారం, రౌడీయిజం మచ్చుకైనా లేవు. ఉన్నవాళ్ళలో అంత మంచివాడుండటం నాకు మాత్రం ఆశ్చర్యంగానే వుంది. నేను అతనివైపు చూస్తున్నట్లు గమనించాడేమో మరి అతను నా వంక చూసాడు.

చటుక్కున చూపు మరల్చుకున్నాను.

కానీ-

ఆ క్షణకాలంలో మా ఇరువురి చూపులమధ్య ఏదో శక్తివంతమైన మెరుపొకటి మెరిసి మాయపోయింది.

అంతే-

ఆ రోజు నుంచి మేమిరువురం చూపుల ద్వారానే చూసుకోవడం జరుగుతుండేది.

అతను అలా చూసినప్పుడు నాకు తెలియకుండానే నా హృదయం స్పందించేది. ఆ స్పందనలో తీయని అనుభూతి. ఆ అనుభూతి తాలూకు మరేదో పరవశం. ఆ పరవశంలో ఎక్కడికో తేలిపోతున్నట్లుండేది.

రాత్రులు నిద్రలో ఏవేవో మధుర స్వప్నాలు, ఆ స్వప్నాలలో అతనూ- నేను.. ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్నట్లు, ప్రణయ సామ్రాజ్యాన్ని ఏలుతున్నట్లు.. ఒకటేమిటి చాలా.. చాలా. బహుశా దాన్నే ప్రేమ అంటారు కాబోలు!

ఆ రోజు ఆదివారం.

సాయంత్రం నాలుగు గంటలకు నా స్నేహితురాలింటికి వెళ్ళాను. అక్కడో గంటసేపు కాలక్షేపం చేసి, తిరిగి ఇంటికి బయల్దేరాను.

ఆకాశమంతా కారుమబ్బులు కమ్మేశాయి. చలిగాలి వీస్తుంది. ఏ క్షణాన్నైనా వర్షం రావడానికి సిద్ధంగా ఉంది.

బస్ కోసం స్టాపు దగ్గర నిలబడ్డాను. జనం ఎక్కువగా ఉన్నారు. అంత రద్దీలో బస్ దొరకడం దుర్లభం.

బస్ వచ్చింది. ఖాళీ లేక వెళ్ళిపోయింది.

చినుకులు పడుతున్నాయి.

అరగంటలో మరో రెండు బస్‌లు వచ్చెళ్ళిపోయాయి.

వర్షం ఉధృతమైంది.

కాళ్ళు నెప్పులు పెడుతున్నాయి. 'నాకు అసలు

బస్ దొరుకుతుందో లేదో' మనసులో కొంచెం భీతిగానే ఉంది.

వచ్చే బస్సులు వస్తున్నాయి, పోతున్నాయి. నాకు మాత్రం బస్ దొరకలేదు. విసుగొచ్చేస్తోంది.

అంతలో...

నా ముందు ఆగింది, అందమైన చిన్న కారొకటి.

''హలో లలినిగారు''

ఉలికిపాటుగా అటు చూశాను.

డ్రైవింగ్ సీటు ముందు నవ్వుతూ కనిపించాడు రాజేష్. నా మనసు ఉప్పొంగిపోయింది.

''రండి మిమ్మల్ని మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను''

'ఎలా అతని కారెక్కేది? ఇంతవరకూ నా అతనితో మాట్లాడి ఎరుగను. ఇలా హఠాత్తుగా వచ్చి కారెక్కమంటే ఎలా?'

బస్ స్టాప్‌లోని వాళ్ళంతా వింతగా మమ్మల్ని చూస్తున్నారు.

''ఏమిటి ఆలోచిస్తున్నారు'' అన్నాడతను.

అంతమందిలో అతని మాట తృణీకరించడం భావ్యమనిపించలేదు. మాట్లాడకుండా బ్యాక్‌డోర్ తెరుచుకుని కారులో కూర్చున్నాను.

కారు కదిలింది.

తన ఇల్లు ఎటో ఏమిటో చెప్పకుండానే అతను కారుని పోనిస్తున్నాడు.

''లలినిగారు'' అతనే పిలిచాడు.

''ఊ'' అన్నాను.

''ఈరోజు మీరిలా నా కారులో ఎక్కడం నా అదృష్టం''

''......''

''మీతో ఎన్నాళ్ళనుంచో మాట్లాడాలనుకుంటున్నాను''

తనతో మాట్లాడాలనుకుంటున్నాడా ఏమిటా మాటలు?

''మీకు అభ్యంతరం లేకపోతే ఇప్పుడు మీరొక్కసారి నా గెస్ట్ హౌస్‌కి వస్తారా?''

''గెస్ట్ హౌస్‌కా ఎందుకూ?'' ఎదుర్దాగా అన్నాను.

''ప్లీజ్! నన్ను అనుమానించకండి.'

''సరే'' అన్నాను. ఏ ఆలోచన లేకుండా అలా ఎందుకన్నానో తెలియదు. అది అతని మీదున్న ప్రేమ కాబోలు.

''థాంక్స్'' అన్నాడతను.

కొంత దూరం ప్రయాణించిన తర్వాత కారు ఆగింది. గ్లాస్ విండోలోంచి బయటకు చూశాను.

ఎదురుగా అందమైన బిల్డింగ్ కనిపించింది. బిల్డింగ్ ముందున్న గేటు మూసుంది.

కారు హారన్ మ్రోగింది.

లోపల్నుంచి ఒక ముసలతను పరుగున వచ్చి గేటు తెరిచాడు.

కారు లోపలకు ప్రవేశించింది.

బిల్డింగ్‌కి, గేటుకి మధ్య దూరం వంద గజాలుండొచ్చు. ఆ ఖాళీ స్థలంలో రకరకాల పూల మొక్కలున్నాయి.

పోర్టికోలో కారు ఆగింది. ఇరువురం కారు దిగేము. అతని వెనకే లోపలకు నడిచాను. అదో పెద్ద ఇంద్ర భవనంలా ఉంది.

''కూర్చోండి'' సోఫా చూపించాడు.

నేను భుజాల నిండా పైట కొంగును కప్పుకొని కూర్చున్నాను.

అతను కూర్చోలేదు. నా వైపు చూస్తూ-

''లలినిగారూ! మా నాన్నగారు ఈ బిల్డింగ్‌ని గెస్ట్ హౌస్‌గా కట్టించారు. ప్రస్తుతం నా స్టడీ కోసం దీన్ని వాడుకుంటున్నాను. వేళకు ఇంటికెళ్ళి తినడం, ఇక్కడకొచ్చి చదువుకోవడం, నిద్రపోవడం వగైరాలన్నీ'' అన్నాడు.

నేను చిన్నగా నవ్వి ఊరుకున్నాను. నా మనసంతా అతను చెప్పబోయే మాటల గురించి ఆత్రపడుతోంది.

అంతలో ముసలతను కాఫీలు తీసుకొచ్చాడు.

''టేకిట్'' కాఫీ కప్పు నాకందిస్తూ అన్నాడు.

నేను బిడియపడుతూనే కాఫీ కప్పుని అందుకున్నాను.

కాఫీలు తాగటం పూర్తయ్యాక అతను జేబులోంచి సిగరెట్ పేకెట్ తీసి, అందులోంచి సిగరెట్ తీసుకొని 'విత్ యువర్ పర్మిషన్' అన్నాడు.

చిన్నగా తల ఊపాను.

అతను సిగరెట్ అంటించాడు. నోట్లోంచి పొగ వదులుతూ ''లలినిగారు నా మనసులో ఉంది ఒకే ఒక్క మాట.. ఉపోద్ఘాతాలివ్వడం నాకు చేతకాదు. మీరు నన్ను అపార్థం చేసుకోనంటే..'' అన్నాడు.

''చెప్పండి''

''నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను''

'ఆ మాటే.. రాజేష్.. ఆ మాట నీ నోటివెంట వినాలనే నేను తాపత్రయపడుతున్నాను రాజేష్' ఆ మాట నాగొంతులోనే ఆగిపోయింది. ఆ ఆనందంలో మెరుస్తున్న కళ్ళతో అతని వైపు చూశాను.

నే ...

## బిజీ లారా

బాలీవుడ్ సినిమాల్లో బిజీగా ఉన్న లారాదత్తాని అంతా హృదయరాణి అంటున్నారు. పబ్లిక్ రిలేషన్స్ ఏజెన్సీకి మోడల్‌గా కొత్త కెరీర్‌ని ప్రారంభించిన లారాదత్తా అటు పారిస్, ఇటు న్యూయార్క్ తెగ తిరుగుతోంది. ఈ సంగతే అడిగితే ఆమె మిలియన్ డాలర్ల నవ్వుతో అలరిస్తోంది. అన్నట్టు లారాదత్తా ఇప్పుడు అన్ని టాపిక్స్ గురించి తెగ మాట్లాడుతోంది. ఎప్పటికప్పుడు తన అందాన్ని మెరుగులు దిద్దుకుంటూ మరిన్ని అవకాశాల్ని చేజిక్కించుకుంటోంది. ఇదిలా ఉంటే 'ఖాకీ' చిత్రంలో ఆమె చేసిన ఐటెం నెంబర్ సాంగ్‌కి మంచి పేరొచ్చింది.



మౌనంగా ఉండిపోవటం చూసి అతనే అన్నాడు.

''ఇందులో బలవంతం ఏమీ లేదు లలినిగారు. మీరు ఆలోచించే నాకు జవాబు చెప్పండి.''

నా మనసంతా ఆనందంతో నిండిపోయింది. నా గొంతులోంచి మాట బైటకు రావడం లేదు.

''లలినిగారు మీరేగాని నన్ను ప్రేమిస్తుంటే రేపు సాయంత్రం ఈ గెస్ట్ హౌస్‌కి రండి. మీకిష్టం లేక పోతే రావద్దు''

ఎందుకో, ఆ సమయంలో నా మనసులోని మాట అతని ముఖం మీద వ్యక్తపరచలేకపోయాను.

''రండి. వర్షం తగ్గింది. మిమ్మల్ని మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను''

''ఉ..ఊహూ.. వద్దు. ఇక్కణ్నుంచి మా ఇల్లు దగ్గరే. నేను వెళ్ళగలను'' అతని సమాధానం కోసం ఎదురు చూడకుండానే బయటికి వచ్చేశాను.

ఆ రాత్రి నిద్రపట్టలేదు. ఏవేవో ఆలోచన్లు. ఎక్కడికో దూర తీరాలకు పోయినట్లు చెప్పలేని ఆనందం.

తెల్లవారింది. మామూలుగా కాలేజీకి వెళ్ళాను.

అతనూ వచ్చాడు. ఓరగా అతన్ని చూసి నవ్వేను. అతని ముఖం వెలిగిపోయింది.

ఆరోజు సాయంత్రం నీట్‌గా ముస్తాబై గెస్ట్‌హౌస్‌కెళ్ళేను.

అతను నా గురించి ఎదురు చూస్తూ గేటు దగ్గరే నిలబడున్నాడు.

మౌనంగా ఇద్దరం లోపలకు నడిచాము.

ఒక్క ఉదుటున అతను నన్ను కౌగిలిలోకి తీసుకున్నాడు.

ఆ కౌగిలిలో ఎంత హాయి..!

ఆ ఒక్క కౌగిలే కాదు ఎన్నెన్నో వెచ్చని కౌగిళ్ళు. తీయని ముద్దులు. ఆ వేడిలో దహించుకుపోయే మా ఆరాల్లో, కోర్కెలు ఎగిసి పడేవి. వాటిని బలవంతంగా అదిమిపట్టేవాన్ని.

అలా ఒకర్నొకరం చూసుకుంటూ, సాయంత్రం ఆ గెస్ట్ హౌస్‌లో కలుసుకుంటూ వలపు కౌగిళ్ళలో తేలిపోయే వాళ్ళము.

రాజేష్ అంతకంటే ఎక్కువగా ఆశించేవాడు కాదు.

రోజులు గడిచిపోతున్నాయి.

రాజేష్ నా ఎదురుగా ఉంటే లోకాన్నే మరచిపోయేదాన్ని. ప్రేమలో అంతటి మహత్తర శక్తి ఉంది మరి.

ఆలోచనల్లోంచి తేరుకుని రాజేష్ వైపు చూశాను. అతను ...రికంటూ కాలిన సిగరెట్‌ని యాష్ట్రేలో పడేశాడు. అప్పుడప్పుడే బయట చీకట్లు క్రమ్ముతున్నాయి.

''లలిని ఇంకా ఎంతకాలం'' ...ష్టట్టుంది అన్నాడు.

''ఏమిటది?''

''నువ్వు నా స్వంతమయ్యేది''

''ఇప్పుడు మాత్రం నేను నీదాన్నే గదా?''

''ఛ..ఛ.. అదిగాదు లలినీ..నీ నుంచి ఇంకా ఏదో పొందాలనుంది'' అలా అంటూనే అతను నా పక్కకు వచ్చి కూర్చున్నాడు. నా భుజం మీద చెయ్యేసి దగ్గరకు లాక్కున్నాడు.

చటుక్కున నా పెదవుల మీద ముద్దుపెట్టుకున్నాడు.

''ఇవాళెందుకో నువ్వు వింతగా ప్రవర్తిస్తున్నావు రాజేష్''

''ఏమో నువ్వేమైనా అనుకో..నువ్వు నాక్కావాలి'' నా నడుం చుట్టూ చేతులేస్తూ అన్నాడు.

''తొందర పనికిరాదు. ఇంకా కొంతకాలం ఆగలేవా? రాజేష్ మన చదువులవగానే పెళ్ళి చేసుకుందాము''

''నో..ఇప్పటికే ఆ మాట లక్షసార్లు చెప్పేవు..''

నన్ను తనకేసి బలంగా అదుముకుంటున్నాడు. అతని కళ్ళలో కోర్కె బాహాటమౌతోంది.

''మరీ శృతిమించి ప్రవర్తించకు. వదులు నన్ను'' అతని చేతుల్ని తప్పించాలని చూశాను. అవి మరింతగా బిగుసుకుపోతున్నాయి.

''అద్దు చెప్పకు లలిని ప్లీజ్''

అతని స్పర్శకు నాలో ఉద్రేకం ఉధృతమౌతోంది.

ప్రకృతిసిద్ధమైన కోర్కెలకు దాసోహమయ్యేలా నా శరీరం అతని చేతుల్లో నలిగిపోతుంది.

''వద్దు.. రాజేష్.. అందుకనేనా..నన్ను ఉండమన్నావు..''

అతను నా మాటలు వినిపించుకొనే స్థితిలో లేడు. విచక్షణా రహితంగా, మొరటుగా నాపైకి విరుచుకుపడ్డాడు.

నా బలమంతా ఉపయోగించి నామీంచి అతన్ని నెట్టేశాను. అతను ఎగిరి క్రిందపడ్డాడు.

గభాల్న నేను పైకి లేచాను. నా ముఖం కోపంతో ఎర్రబడిపోయింది.

''రాజేష్ ఏమిటిది? నువ్వింత కామావేశపరుడవనుకోలేదు. ఛీ! ఛీ!'' అన్నాను.

క్రిందపడిన అతను సాఫీగా పైకి లేచాడు. ''ఏమో నాకదేం తెలీదు. ఈ రోజు నిన్ను వదల్ను లలిని'' అలా అంటూనే అతను తిరిగి నా మీద పడ్డాడు.

నేను పెనుగులాడేను. గింజుకున్నాను.

అంత బలంతో పోటీపడలేకపోతున్నాను.

అతను నన్ను ప్రేమించిన వ్యక్తి కావచ్చు. త్వరలో కాబోయే భర్త కావచ్చు.

కానీ-

పెళ్ళి అవకముందే ఇలా హద్దులు మీరి ప్రవర్తించటం నాకిష్టం లేదు.

## ఐస్ నవ్వులు

**చోకర్‌బాలీ చిత్రం తర్వాత ఐశ్వర్యా రాయ్‌కి ఇష్టమైన దర్శకుల జాబితాలో రితుపర్ణఘోష్ చేర్చుకోవచ్చు. అజయ్ దేవ్‌గన్ హీరోగా నటిస్తున్న 'రెయిన్ కోట్' షూటింగ్‌లో పాల్గొన్న ఐశ్వర్యా ఈ సంగతి చెప్పింది. దర్శకురాలితో కలిసి ఆమె ఎంతో సన్నిహితంగా మెలుగుతోందిట. ఇండస్ట్రీలో ఇప్పుడు ఎంతో బిజీగా ఉన్న ఐశ్వర్య దర్శకులతో ఎంత సన్నిహితంగా మెలుగుతుందో ఈ సంఘటన రుజువు చేసింది. షూటింగ్స్‌లో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగటం తనకిష్టం ఉండదని చెబుతోంది.**



అతన్ని ఎంత వారించినా వినిపించుకోవటం లేదు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? నాకు దిక్కు తోచడం లేదు. నా చేతికి టీపాయ్ మీదున్న ఫ్లవర్ వేజ్ తగిలింది. దాన్నందుకున్నాను. మరే ఆలోచనా లేకుండా అతని తల మీద బలంగా మోదాను.

వెర్రికేక వేస్తూ అతను నా నుంచి విడిపోయి తల పట్టుకుని బాధతో కళ్ళు మూసుకున్నాడు. దెబ్బ బలంగా తగిలినట్లుంది.

నాకక్కడ ఉండాలనిపించలేదు.

అతని వంక అసహ్యంగా చూసి, బయటకొచ్చేశాను.

రోడ్డుమీద నడుస్తున్నాను.

రాజేష్ ఎందుకలా ప్రవర్తించాడు. ఎంతో ప్రేమ ఒలకబోసే అతను ఎందుకలా మారిపోయాడు. అతనిలో నిగ్రహం సడలిందా? పశుత్వం పెల్లుబికిందా? కోర్కెలు విజృంభించాయా? ఏమిటి.. ఏమిటతని ప్రవర్తన.. అతనింత త్వరపడతాడనుకోలేదు.

రోజూ తన కోసం ఎదురుచూసేవాడు. ఒక్కోరోజు తను రాకపోతే గిలగిల్లాడిపోయేవాడు. తనకి ఆస్తులు, అంతస్తులు లేవని తెలిసి కూడా ప్రేమించాడు. రాజేష్ ఎంత మంచివాడు.

మరి ఇప్పుడు జరిగిందేమిటి?

ఆ కోపంలో ఫ్లవర్‌వేజ్‌తో అతని తలమీద కొట్టింది. ఆ దెబ్బకు అతని కళ్ళ వెంట నీళ్ళు తిరిగాయి. పాపం ఎంత బాధపడుతున్నాడ .ఛ..ఛ..

ఆ ఊహ రాగానే నా మనసంతా నీరైపోయింది. అతన్ని అలా కొట్టినందుకు నాలో నేను బాధపడ్డాను.


సరే, జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇప్పుడెళ్ళి అతనికి 'సారీ' చెబితే? అసలు అతన్ని క్షమించమని అడగాలి. లేకపోతే వాడు బాధపడతాడు.

ఇంటికెళ్ళాలనిపించలేదు. వెనక్కి తిరిగి గెస్ట్ హౌస్‌కేసి నడిచాను.

గెస్ట్‌హౌస్ చేరుకున్నాను. లోపల ఇంకా లైట్లు వెలుగుతున్నాయి. గేటు తెరిచే వుంది. లోపలకు నడిచాను. బయట హాల్లో ఎవరూ కనిపించలేదు. లోపల వైపు రూమ్‌లోంచి మాటలు వినిపిస్తున్నాయి. బహుశా లోపల నలుగురైదుగురుండుంటారు. రాజేష్ ఫ్రెండ్స్ ఎవరైనా వచ్చుంటారా?

గుమ్మం పక్కనుంచే లోపలకు తొంగి చూశాను.

ఒక్క క్షణం విస్మయచకితురాలినయ్యాను. లోపల- డేవిడ్, రఘు, మురళి కూర్చొనున్నారు. వారికి ఎదురుగా రాజేష్ కూర్చున్నాడు.




వారి మధ్యనున్న టీపాయ్ మీద బ్రాందీ బాటిల్స్, గ్లాసులున్నాయి. రాజేష్ బాటిల్‌ని వంచి గ్లాసులు నింపుతున్నాడు.

నేను నమ్మలేకపోతున్నాను. ఎందుకంటే ఆ ముగ్గురితో రాజేష్ మాట్లాడటం నేనెప్పుడూ చూడలేదు.

ఆ నలుగురూ తాగుతూ ఏదో మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు నాకు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

''బాడ్ లక్‌రా మురళి. చేతి వరకు అంది తప్పించుకుంది'' రాజేష్ అంటున్నాడు. అతని నోటి వెంట మాటలు ముద్ద ముద్దగా వస్తున్నాయి.

''అయినా ఇంతకాలం దాన్ని ప్రేమించానంటూ ఏడిపిస్తున్నావు. ఛ..ఛ.. ఒక్క అమ్మాయిని పొందడానికి ఇంతకాలం ఆగడం నాకేం బావుండలేదురా'' మురళి అన్నాడు.

వారు మాట్లాడుకుంటున్నది ఎవరి గురించి? నాకు సరిగా వారి మాటలు అర్థం కావడం లేదు.

''మనం వేసిన ప్లానంతా వేస్టయింది'' డేవిడ్ అన్నాడు.

ప్లానా? ఏం ప్లాను. నా మదిలో సవాలక్ష ప్రశ్నలు మెదులుతున్నాయి.

''ఇప్పుడైనా మించిపోయింది లేదు. రేపుసాయంత్రం అదే వచ్చినట్లు ఇక్కడికొస్తుంది'' రాజేష్ అన్నాడు.

రోజూ సాయంత్రం ఇక్కడికొచ్చేది నేనే. అంటే? వారు మాట్లాడుకుంటుంది నా గురించేనా?

''వస్తుందంటావా?'' రఘు అడిగాడు.

''పిచ్చివాడా ప్రేమంటే అంతేనోయ్. ప్రియుడి కోసం ప్రియురాలు తప్పకుండా వస్తుంది. దాన్ని అనుభవించాలనే కదా? ప్రేమ పేరుతో లలినిని ప్రేమిస్తున్నట్లు నాటకం ఆడేను..'' రాజేష్ సమాధానమిది.

ప్రేమిస్తున్నట్టు నాటకం ఆడేడా? అంటే రాజేష్ నిజంగా నన్ను ప్రేమించలేదా? ఎంత మోసం?

అతని మాటలలో ఆంతర్యం బోధపడిన తరువాత నా హృదయం బ్రద్ధలైంది. మనసు, మస్తిష్కం- అసలు మనిషినే మొద్దుగా మారిపోయాను.

ప్రేమ మైకపు పొరలు వీడిపోయాయి.

'ఇంక లాభం లేదురా, రాజేష్ రేపు సాయంత్రం అది వస్తుందని అంటున్నావు కాబట్టి దానికంటే ముందుగా మేం ముగ్గురం ఇక్కడికొచ్చేస్తాం. దానికి కనిపించకుండా ఈ గదిలో దాక్కుంటాము. ఆమె వస్తుంది. నువ్వు మామూలుగానే ప్రేమను నటించు. ఏవో మాటలు చెప్పి ఆమెను ఈ గదిలోకి తీసుకురా. ఆ తరువాత మన నలుగుర్ని కాదని అది తప్పించుకోలేదు'' డేవిడ్ అన్నాడు.

''అంటే రేపు మనం లలినీని బలవంతంగా..'' మాట పూర్తి చేయకుండా రఘు పక పక నవ్వేడు.

నా గుండెలు బేజారైపోయాయి. వీళ్ళు నా గురించి ఇంత మాస్టర్‌ప్లాన్ వేస్తారనుకోలేదు.

నా వాడనుకున్న రాజేష్ ఒక కపట వంచకుడని తెలిసిన తరువాత నాలో కోపం, ఆవేశం కట్టలు తెంచుకుంది.

ఆ నలుగుర్ని నిలువునా చీరెయ్యాలన్నంత ఆవేశం వచ్చింది. వాళ్ళను నేను ఎదిరించలేను. కోపాన్ని దిగమింగుకున్నాను. వాళ్ళ గుట్టు బయట పడిపోయింది. అక్కడుండటం మంచిది కాదనిపించింది. మెల్లిగా అక్కణ్నుంచి బయటికొచ్చేశాను.

గుండెల్లో ఏదో మూల బాధ.

నేను తిరిగి గెస్ట్‌హౌస్‌కి వెళ్ళడం మంచిదయింది. లేకపోతే..?

రేపు మామూలుగానే గెస్ట్‌హౌస్‌కి వెళ్ళేదాన్నేమో! వారి ప్లాన్ ప్రకారం ఆ నలుగురి కామదాహానికి బలైపోయేదాన్నేమో!

ప్రేమ అనుకొని పాశంలో చిక్కుకుపోయాను. ఆ పాశంలో బిగుసుకుపోకముందే తప్పించుకోగలిగాను.

'ప్రేమికుల్లో కూడా రాజేష్‌లాంటి కపట ప్రేమికులుంటారని ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాను.

నాకు తెలియకుండానే నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

ఎంతైనా..

నాది ప్రేమించిన హృదయం!

☆